విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

ఆదివారం 15 జూన్ 2025 8 పేజీలు epaper.visalaandhra.com

పశ్చిమప్రాంత చిరకాల వాంఛ

మార్కాపురం జిల్లా

> జిల్లాలో పశ్చిమ ప్రాంతమైన మార్కాపురం కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటుతోనే పశ్చిమ ప్రకాశం ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ప్రజల ఆకాంక్ష. గుంటూరు, కర్నూలు, నెల్లూరు జిల్లాలోని వెనుకబడిన ప్రాంతాలతో ప్రకాశం జిల్లా ఏర్పడింది. అధిక శాతం ప్రజలు వ్యవసాయం, వ్యవసాయ కూలీ పనులపై జీవిస్తున్నారు. కనీస మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. మార్కాపురం జిల్లా ఏర్పాటు చేయడం ద్వారానే జిల్లాలోని పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ప్రజల విశ్వాసం. - మాగుంట శ్రీనివాసులురెడ్డి

- వెనుకబడిన ప్రకాశం జిల్లాలో వెనుకబాటుగా పశ్చిమ ప్రాంతం
- జిల్లా కేంద్రానికి వంద కిలోమీటర్ల దూరంలో మార్కాపురం ప్రాంతాలు
- నిత్యం వర్షాభావ పరిస్థితులు
- అభివృద్ధి లేక ప్రజల వలస బాటలు
- మార్కాపురం జిల్లా ఏర్పాటుతోనే ఆ ప్రాంతం అభివృద్ధి
- ప్రభుత్వం వెంటనే మార్కాపురం జిల్లా ఏర్పాటు చేయాలి
- ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి డిమాండ్

విశాలాంధ్ర -ఒంగోలు : జిల్లాలో పశ్చిమ ప్రాంతమైన మార్కాపురం కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయడం వల్లే ప్రకాశం పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి అన్నారు. గుంటూరు, కర్నూలు, నెల్లూరు జిల్లాలోని వెనుకబడిన ప్రాంతాలతో ప్రకాశం జిల్లా ఏర్పడిందని, అధిక శాతం ప్రజలు వ్యవసాయం, వ్యవసాయ కూలీ పనులపై జీవిస్తున్నారని, కనీస మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మార్కాపురం జిల్లా ఏర్పాటు చేయడం ద్వారానే జిల్లాలోని పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 2024 లోనే తాను చంద్రబాబు నాయుడుకి మార్కాపురం జిల్లా ఏర్పాటు ఆవశ్యకత గురించి వివరించినట్లు తెలిపారు. 1957, 62 లోక్‌సభ ఎన్నికలలో మార్కాపురం లోక్ సభ నియోజకవర్గంగా ఉండేదని, తర్వాత రాజకీయ కారణాల నేపథ్యంలో అది రద్దయిందన్నారు. త్వరలో జరగనున్న పార్లమెంటరీ పునర్వ్యవస్థీకరణలో మరలా లోక్ సభ నియోజకవర్గంగా ఏర్పడే అవకాశం ఉందన్నారు. అయినా అసలు పార్లమెంటరీ నియోజకవర్గాల ప్రతిపాదన జిల్లాలను ఏర్పాటు చేయడమనేది శాస్త్రీయం కాదన్నారు. పరిపాలన సౌలభ్యమే జిల్లాలకు అవసరం అన్నారు. మార్కాపురం ప్రాంతం మొదట రాయలసీమలోని కడప జిల్లాలోనూ, తర్వాత కర్నూలు జిల్లాలోను, 1970 ప్రకాశం జిల్లాలో చేర్చబడిందని, మూడుసార్లు ముప్పుకు గురైందన్నారు. మొదటి నుంచి జిల్లా ప్రధాన కేంద్రాలకు సుదూరంగా ఉంటూ వచ్చిందన్నారు.

అప్పటినుండి ప్రత్యేక జిల్లా కావాలనే డిమాండ్ ఉన్నప్పటికీ రాజకీయ అండలేక ఉదాసీనంగా ఉండిపోయిందన్నారు. గుంటూరు, నెల్లూరు, కర్నూలు మూడు జిల్లాలలోని మూడు వెనుకబడి ప్రాంతాలతో ప్రకాశం జిల్లా వెనుకబడిన జిల్లాగా ఆవిర్భవించిందన్నారు. అందునా పశ్చిమ ప్రకాశంగా పిలవబడుతున్న మార్కాపురం ప్రాంతం అటు నైరుతి రుతుపవనాలకు, ఇటు ఈశాన్య రుతుపవనాలకు దూరమై వర్షాభావంతో ఎప్పుడు వెనుకబాటు తనంలో కునారిల్లుతుందన్నారు. రాష్ట్రంలోని విద్యా, వైద్య ఆరోగ్యపరంగా అన్ని విధాలుగా నష్టపోయిందన్నారు. అటు పాటిస్రామికంగానూ వ్యవసాయంగాను అభివృద్ధికి నోచుకోలేదన్నారు. నూతన జిల్లాల వ్యవస్థీకరణలో రాష్ట్రంలోని 26 జిల్లాల్లో ప్రకాశం జిల్లా అతి పెద్ద జిల్లాగా ఏర్పడి పరిపాలన సౌలభ్యం కోల్పోయింది అన్నారు. ఎర్రగొండపాలెం, గిద్దలూరు, మార్కాపురం, దర్శి, కనిగిరి, కొండపి, సంతనూతల పాడు, ఒంగోలు మొత్తం 8 నియోజకవర్గాలు

- మిగతా 2 లో

బూచేపల్లికి పోలీసులు నోటీసులు

విశాలాంధ్ర -చీమకుర్తి: జూన్ 11న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పొదిలి రాక సందర్భంగా జరిగిన అల్లర్ల కారణంగా ప్రకాశం జిల్లా వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, దర్శి శాసన సభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డికి పొదిలి పోలీసులు నోటీసులు ఇవ్వడం జరిగింది. దీనిపైన శివప్రసాద్ రెడ్డి స్పందిస్తూ శాంతి భద్రతలు కాపాడ లేకపోయామని నోటీసు ఇవ్వడం జరిగిందని, శాంతిభద్రతలు చూసుకోవల సిన బాధ్యత పోలీసులదేనని నేను కేవలం ఒక ప్రజా ప్రతినిధిని మాత్రమేనని, మా నాయకుడు జగన్ మోహన్‌రెడ్డి రైతు సమస్యలపై పొదిలి వస్తున్నాడని పోలీసులకు తెలియపరచామని అయినప్పటికీ పోలీసులు నోటీసులు ఇవ్వడం వలన మేము పూర్తిగా పోలీసులకు సహకరిస్తామని మేము ఎటువంటి తప్పు చేయలేదని, మేము ఎక్కడికి పారిపోమని, చీమకుర్తిలోనే ఉంటానని తెలియజేశారు. అవసరమైతే లీగల్‌గా అయినా మేము పోరాటానికి సిద్ధమని తెలియపరిచారు.

హామీల అమలులో విఫలం

3 లో
మెయిన్ పేజీ

బాపట్లలోనే జిల్లా కోర్టు
భవన సముదాయం

- జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి
- తూర్పు బాపట్లలో 7.5 ఎకరాల స్థలం పరిశీలన

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లా కోర్టు భవన సముదాయం బాపట్ల పట్టణంలోనే ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. జిల్లా కోర్టు భవన సముదాయానికి అవసరమైన స్థలాన్ని జిల్లా కలెక్టర్ శనివారం పరిశీలించారు. తూర్పు బాపట్లలో ఖాళీగా ఉన్న 7.5 ఎకరాల ప్రభుత్వ భూమిని పరిశీలించారు. అనంతరం ఇందిరానగర్‌లో ఖాళీగా ఉన్న 2.80 ఎకరాల భూమిని పరిశీలించారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను ప్రభుత్వ అవసరాలకు వినియోగించాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న భూమి స్థితిగతులపై ప్రభుత్వానికి నివేదిక పొందుతామన్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత దస్త్రాలను పంపాలని రెవెన్యూ అధికారులను ఆయన ఆదేశించారు. ఆయన వెంట బాపట్ల మండల తహసిల్దార్ సలీమా, సర్వేయర్లు వీఆర్వోలు తదితరులు ఉన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

5

తల్లికి వందనంపై మాట్లాడే అర్హత జగన్‌కి లేదు : మంత్రి

8

యోగాతో మానసిక ప్రశాంతత : కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : యోగ చేయటం వలన మానసిక ప్రశాంతత సంపూర్ణ ఆరోగ్యం ఏర్పడుతుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. యోగాంధ్ర అవగాహన కార్యక్రమాలలో భాగంగా జిల్లాస్థాయి యోగాసనాల ప్రదర్శన పిట్టలవాని వారిపాలెం మండలం పివి పాలెం గ్రామం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శనివారం జరిగింది. కేర్ నాచురోపతి వైద్య కళాశాల విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శనలు అందరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం గ్రామ ప్రధాన కూడలి వరకు ర్యాలీగా వెళ్లి మానవహారం నిర్వహించారు. యోగాతో ప్రజలకు కలిగే ప్రయోజనాలను నినదిస్తూ యువతీ యువకులు ఉత్సాహంగా ర్యాలీలో ముందుకు సాగారు.వికసిత్ భారత్ లక్ష్యంతో స్వర్ణాంధ్ర సాధన దిశగా ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. వికసిత్ భారత్ దిశగా కేంద్రం, స్వర్ణాంధ్ర దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వాలు అడుగులు వేస్తుండగా, వాటి ఫలాలను ప్రజలు అందుకోవాలన్నారు. మానసిక సమతుల్యత లేని సమాజాన్ని యోగా సరి చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరు తమ ఉద్యోగాలు, పనులలో ఒత్తిడికి గురవుతూ ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. మానసిక ఒత్తిడి నుంచి ప్రజలను యోగా విముక్తి కల్పిస్తుందన్నారు. నాణ్యమైన జీవితం యోగాతోనే సాధ్యమన్నారు. నాచురోపతి యోగా జీవితంలో ఒక భాగం కావాలన్నారు. యోగాసనాలతో కలిగే ప్రయోజనాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. ఎలాంటి ఖర్చు, మందులు లేకుండా రోగాలు నివారించడం యోగాతోనే సాధ్యమన్నారు. ఈనెల 21న చరిత్రలో ఎన్నడు లేనంత భారీ స్థాయిలో విశాఖ పట్నంలో ప్రపంచ యోగ దినోత్సవాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ప్రధానమంత్రి మోదీ హాజరయ్యే ఈ కార్యక్రమానికి అనుబంధంగా జిల్లా కేంద్రమైన బాపట్ల సూర్యలంకలో పదివేల మందితో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలంతా ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ముఖ్యంగా విద్యార్థులు యోగాసనాలతో తమ ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. కేర్ నాచురోపతి వైద్య కళాశాల విద్యార్థుల ప్రదర్శనలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. ఆ విద్యార్థులు జిల్లాస్థాయి యోగాసనాలలోనూ ప్రథమ స్థాయిలో నిలవడంపై ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పి.డి. కె.శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, డ్వామా పిడి జయలక్ష్మి, మహిళ శిశు సంక్షేమ శాఖ పిడి రాధామాధవి, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వేణుగోపాలరావు, ఎక్సైజ్ శాఖ పర్యవేక్షకులు వెంకటేశ్వర్లు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

యువకుడిని కాపాడిన పోలీసులు

విశాలాంధ్ర-ముండ్లమూరు : ప్రేమ వివాహం చేసుకున్న యువజంట మనస్పర్ధలతో శనివారం ముళ్ళమూరు పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. మనస్థాపం చెందిన యువకుడు మిందాల గోవిందు పోలీస్ స్టేషన్ నుండి సమీప పొలాల్లోకి వెళ్లి ఆత్మహత్యకు ప్రయత్నించగా తక్షణమే స్పందించిన పోలీసులు యువకుడ్ని కాపాడారు. వివరాలలోకి వెళితే దొనకొండ మండలం పెద్దన్నపాలెం గ్రామానికి చెందిన మిందాల గోవిందు, ముండ్లమూరు మండలం వేముల బండ గ్రామానికి చెందిన సునీతను ప్రేమ వివాహం చేసుకున్నారు. అయితే వారి మధ్య మనస్పర్ధలు రావడంతో సునీత ముళ్ళమూరు పోలీస్ స్టేషన్ను ఆశ్రయించింది. పోలీస్ స్టేషన్ నుంచి భర్త గోవిందు చిన్న పని ఉందని బయటకు వచ్చి థమ్సప్ బాటిల్ తీసుకొని మోడల్ పాఠశాల సమీపంలో కి వెళ్లి ఎలుకల మందు కలుపుకొని తాగేందుకు ప్రయత్నించాడు. ఈ విషయాన్ని తన భార్య సున్నితకు ఫోన్లో మెసేజ్ ద్వారా సందేశం ఇచ్చాడు. భయపడిన సునీత తక్షణమే ఎస్సై కే కమలాకర్ దృష్టికి తీసుకువెళ్లడంతో తక్షణమే స్పందించిన ఎస్సై తన సిబ్బంది సహకారంతో ఫోన్ ఆధారంగా సాంకేతిక నైపుణ్యంతో గోవిందు ఆచూకీ కనుక్కొని అక్కడ వెళ్లి ఆత్మహత్యకు ప్రయత్నిస్తున్న గోవిందును కాపాడారు యువకుడిని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లారు.

మార్కాపురం జిల్లా

(మొదటి పేజీ తరువాయి)

38 మండలాలు 14322 చదరపు కిలోమీటర్ల వైశాల్యం, 22 లక్షల 88 వేల మంది జనాభా గల అతి పెద్ద జిల్లాగా ప్రకాశం ఉందన్నారు. అందువల్ల ఎర్రగొండపాలెం, గిద్దలూరు, మార్కాపురం, కనిగిరి, 5 నియోజకవర్గాలలోని 26 మండలాలతో 11 530 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం, 1423 వేల జనాభాతో కొత్త జిల్లాగా మార్కాపురం కేంద్రంగా ఏర్పడితే పరిపాలన సౌలభ్యంగా ఉంటుందన్నారు. ప్రస్తుతం జిల్లా కేంద్రం ఒంగోలు నుంచి మార్కాపురం 94 కిలోమీటర్లు, గిద్దలూరు 150 కిలోమీటర్లు, ఎర్రగొండపాలెం 140 కిలోమీటర్లు, కనిగిరి 80 కిలోమీటర్లు, దర్శి 60 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయన్నారు. ఇంకా చెప్పాలంటే ఎర్రగొండపాలెం దగ్గర్లోని పాలుట్ల 180 కిలోమీటర్లు, సిఎస్పురం మండలంలోని తుంగూడు 160 కిలోమీటర్లు, పుల్లలచెరువు మండలంలోని గాజులపాలెం 180 కిలోమీటర్లు, పెద్ద దోర్నాల మండలంలోని రోళ్లపెంట 161 కిలోమీటర్లు, గిద్దలూరు లోని ఆదిమూర్తి పల్లి 163 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయన్నారు. అదే మార్కాపురానికి అయితే ఎర్రగొండపాలెం 40 కిలోమీటర్లు, గిద్దలూరు 65 కిలోమీటర్లు, కనిగిరి 60 కిలోమీటర్లు, దర్శి 60 కిలోమీటర్ల దూరంలో మాత్రమే ఉండి ఏరోజుకారోజు వచ్చి పోయే వేసుడుపాటు అందరికీ ఉంటుందన్నారు. మార్కాపురం, ఎర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి, దర్శి నియోజకవర్గం భౌగోళికంగా పక్కపక్కనే ఉన్నాయి. ప్రస్తుతం పశ్చిమ ప్రకాశంగా వేర్పాటుగానే పిలవబడుతున్నాయన్నారు. ఇక్కడ ప్రజలు ఆచార సమాచారాలు, ఆహార వ్యవహారాలు, భాష వేషాలు ఒకటిగా ఉండి సమంత బాంధవ్యాలు కలిగి ఉన్నందున ఐక్యత భావంతో కలిసి మెలిసి ఉంటున్నారన్నారు. ఆర్థిక, సామాజిక స్థితిగతులలో కూడా సారూప్యత స్పష్టంగా గోచరిస్తుందన్నారు. ఆంగ్లేయుల పరిపాలన కాలం నుండి మార్కాపురం ఒక ముఖ్య పట్టణంగా, వ్యాపార కూడలిగా కొనసాగుతుందన్నారు. పలకల పరిశ్రమకు అంతర్జాతీయంగా పేరు గడించిందన్నారు. ఎక్కడ కలెక్టరేట్‌కు సరిపడా రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఉందన్నారు. అలాగే జిల్లా స్థాయి న్యాయవ్యవస్థ, జిల్లాస్థాయి వైద్యశాల, జిల్లా రిజిస్టర్ కార్యాలయం, జిల్లా ఎక్సైజ్, ప్రొహిబిషన్ కార్యాలయం మొదలుగా ఆగల 115 కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయన్నారు. పలు వాణిజ్య బ్యాంకులు, ఇంజనీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్, డిగ్రీ, పాలిటెక్నిక్ మరియు ఐటిఐ కళాశాలలో ఉన్నాయన్నారు. బ్రిటీష్ కాలంనాటి దొనకొండ విమానాశ్రయం, రైల్వే స్టేషన్, రేడియో స్టేషన్, ఆర్టీసీ డిపోలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా మూడు జిల్లాల వరదాయిని పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు ఇక్కడే ఉన్నందున నీటి సమస్య ఉండదు అన్నాడు. ఆసియా ఖండంలోని రెండవ అతిపెద్ద ఖమ్మం చెరువు ఈ ప్రాంతపు మరో పెద్ద నీటి వనరు అన్నారు. ఇక నల్లమల్ల అడవి ప్రాంతం మరొక సహజ వనరు అని మార్కాపురం జిల్లా యొక్క పచ్చిమాత్ర ఎల్లలుగా విరాజిల్లుతున్నాయన్నారు. ఈ ప్రాంతంలో నాలుగు యుగాల లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయం, శ్రీశైల తూర్పు ద్వారం శ్రీ త్రిపురాంతకేశ్వరం, శ్రీశైల పుణ్యక్షేత్రం ఉన్నాయి. మన సంస్కృతికి, సాహిత్యానికి పట్టుబొమ్మలైన ఎందరో కవులు, గాయకులు, సంగీత విద్వాంసులకు ఇది ఆటపట్టుగా వెలిసిల్లింది. దోర్నాల అల్లసాని పెద్దనామాత్యుడు, కాకర్ల త్యాగరాజ స్వామి ఈ ప్రాంతం వారు కావటం గర్వకారణం అన్నారు. ప్రతిపాదిత మార్కాపురం జిల్లాకు తూర్పున ఒంగోలు, పడమరన నంద్యాల, ఉత్తరాన నరసరావుపేట, దక్షిణాన కడప నెల్లూరు జిల్లాలు సరిహద్దులుగా కలిగి, మధ్యలో ఉంటూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి నడిబొడ్డుగా ఉంటుందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు అనుసంధానమైన వ్యాపార పరంగాను, పారిశ్రామికంగానూ ఒక హబ్ గా ఏర్పడే అవకాశం ఉందన్నారు. ప్రతి బాధ్యత మార్కాపురం జిల్లాకు పశ్చిమ ఎల్లలుగా నల్లమల పర్వత శ్రేణులు వ్యాపించి ఉన్నాయన్నారు. ఈ ప్రాంతంలో ఆదివాసులైన చెంచులు, సుగాలీలు గూడెలుగా నివసిస్తున్నారు. వారి అభివృద్ధి అనాదిగా అంతంత మాత్రమే ఉందని, ఉత్తరాంధ్రలోని అరకు నియోజకవర్గాన్ని రెండు జిల్లాలుగా ఏర్పాటు చేసిన స్ఫూర్తితో నల్లమల్ల ప్రాంతంలోని మార్కాపురాన్ని ప్రత్యేక జిల్లాగా ప్రకటించవలసిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. తద్వారా గిరిజన సమగ్ర అభివృద్ధికి అవకాశం కలుగుతుందన్నారు. నాలుగు యుగాలుగా మార్కాపురం పురాతన పట్టణంగా మార్కండేయ మహర్షి పేరున విరాజిల్లుతుందన్నారు. పురాణ పురుషుని పేరు మీద ఉన్న మార్కాపురాన్ని మార్కాపురం జిల్లాగా నామకరణం చేసి జిల్లా కేంద్రంగా మార్కాపురం పట్టణాన్ని అభివృద్ధి పరచడం అందరికీ అభిలషనీయమన్నారు. మార్కాపురం ప్రాంత ప్రజల, వివిధ రాజకీయ పార్టీల నాయకులు వివిధ ప్రజా సంఘాలు, విద్యార్థులు, మేధావుల అభీష్ట మేరకు ప్రభుత్వ స్పందించి, వెనుకబడిన పశ్చిమ ప్రకాశం జిల్లా ప్రజల చిరకాల పంచి అయిన మార్కాపురం జిల్లాకు సానుకూలన నిర్ణయం తీసుకొని వెనుకబడిన ప్రాంతానికి సమన్యాయం చేయాలని కోరారు.

నేడు పాకల బీచ్‌లో యోగాంధ్ర

విశాలాంధ్ర - సింగరాయకొండ : సింగరాయకొండ మండల పరిధిలోని పాకల గ్రామంలోని బీచ్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబడుతున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం 7 గం. నుండి 8 గంటల వరకు పద్ద పెద్ద ఎత్తున 1500 మందికి సామూహిక యోగ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు శనివారం సింగరాయకొండ ఎంపీడీవో జయమణి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర సామాజిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా బాలా వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా జిల్లా మండల ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు మరియు విద్యార్థిని విద్యార్థులు, హాజరుకానున్నారని ఆమె అన్నారు. ఈ యోగ శిబిరంలో సింగరాయకొండ మండలంలోని పాఠశాలలు, కాలేజీలు, యూత్ మరియు మహిళా సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొననున్నారు. ప్రజలలో ఆరోగ్యంతో పాటు మానసిక నిబద్ధత పెంపొందించడమే ఈ కార్యక్రమ లక్ష్యమణి పేర్కొన్నారు.

శాస్త్రీయ సమాజ స్థాపనే జన విజ్ఞాన వేదిక లక్ష్యం

విశాలాంధ్ర - కనిగిరి : జన విజ్ఞాన వేదిక సభ్యత్వ క్యాంపెయిన్ పోస్టర్ ను శనివారం సాయంత్రం డాక్టర్ మర్రి ధనుంజయుడు సాయి సిద్ధార్ధ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం విద్యార్థులు, ఉపాధ్యాయులు, డాక్టర్లు, మేధావులు జన విజ్ఞాన వేదికలో సభ్యులుగా చేరాలని అన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు వి మాల కొండారెడ్డి మాట్లాడుతూ ప్రజల్లో ఉన్న మూఢనమ్మకాలను తొలగించడం కోసం, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథంను, ప్రశ్నించేతత్వాన్ని పెంపొందించడం కోసం, పర్యావరణ పరిరక్షణ కోసం జెవివి గత 37 సంవత్సరాలుగా కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా నాయకులు జి. శ్రీనివాస రెడ్డి, షేక్. ఖాజా హుస్సేన్, వెలిగండ్ల మండల కార్యదర్శి మేడం కోటి రెడ్డి, కలాం కాలేజి షరీఫ్ పాల్గొన్నారు.

రైతు అనుమానస్పద మృతి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని వేముల గ్రామానికి చెందిన కుమ్మిత సుబ్బారెడ్డి(37) అనే రైతు ఉలగల్లు గ్రామ పొలాల్లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. వివరాలలోకి వెళితే వేముల గ్రామానికి చెందిన కుమ్మిత సుబ్బారెడ్డి వ్యవసాయం చేస్తూ తన వ్యవసాయ ఖర్చులు నిమిత్తం ఉల్లగల్లులోని కెనరా బ్యాంకులో బంగారం తాకట్టు పెట్టాడు. తిరిగి తాకట్టు బంగారాన్ని తీసుకొచ్చే నిమిత్తం ఈనెల 12న నాలుగు లక్షల డబ్బులు తీసుకొని తన మోటార్ బైక్‌పై బయలుదేరి వెళ్లాడు. అయితే శనివారం ఉదయం ఉలగల్లు గ్రామ పొలాల్లో వేప చెట్టు కింద మృతదేహం కుళ్లిన స్థితిలో పడి ఉండటాన్ని పశువుల కాపర్లు గమనించారు. గత రెండు రోజులు క్రితం మృతుడు సుబ్బారెడ్డి ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాక పోయేసరికి బంధువులు అక్కడికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించగా సుబ్బారెడ్డి ది గా గుర్తించారు. మృతుడికి భార్య శేషారత్నం, కుమారుడు, కుమార్తె ఉన్నారు. సుబ్బారెడ్డి ది హత్య లేక ఆత్మహత్య అనేది పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.



పునీత అంతోని మహోత్సవం

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక ఆర్సీయం చర్చ్‌లో పునీత అంతోని వారి మహోత్సవమును విచారణ గురువులు గుడిపల్లి థామస్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. నెల్లూరు మేత్రాసణ సహావారస పీఠాధిపతులు మహా.ఘన.డా.పిల్లి అంతోనిదాస్ ముఖ్య అతిథులుగా విచ్చేసి దివ్యబలి పూజ సమర్పించి అంతోని వారి జీవిత చరిత్రపై ప్రసంగించారు. 12వ శతాబ్దంలో ఇటలీలోని పాదువా పురికి చెందిన పునీత అంతోని వారు తను జీవించిన కాలంలో క్రీస్తు పట్ల భక్తితో సంపన్న జీవితాన్ని పరిత్యజించి ఒక కతోలిక గురువుగా జీవితాన్ని ఎంచుకుని, నిరాడంబరమైన, అతి పవిత్ర జీవితాన్ని జీవిస్తూ క్రీస్తుప్రభుని నామంలో అనేక అద్భుతాలను చేస్తూ కేవలం 32 సంవత్సరాల వయస్సులోనే స్వర్గస్తులైనట్లు తెలిపారు. దేవుని వాక్యమును ప్రసంగించడంలో అంతోనివారు బహు దిట్ట అని, ఇవాంజిలికల్ డాక్టర్‌గా యావత్ కతోలిక శ్రీసభ అంతోని వారిని కొనియాడుతుందని బిషప్ వివరించారు. అనంతరం పూలు, విద్యుత్ దీపాలతో అలంకరించిన పునీత అంతోని తేరును దొనకొండ పురవీధులలో మేళతాలాలు, గీతాలాపన మధ్య బాణా సంచా కాలుస్తూ ప్రదక్షిణగా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ప్రేమ విందును స్వీకరించారు. విచారణ గురువులు గుడిపల్లి థామస్, సహాయ గురువులు వినోద్‌కుమార్, గురుశ్రీ పిడతల జోసఫ్, గురుశ్రీ కలివెల చంద్రా, ఇతర గురువులు, ఆరోగ్య మాత సిస్టర్స్, విచారణ క్రైస్తవులు పాల్గొన్నారు.

ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

విశాలాంధ్ర-పామూరు రూరల్ : సిఎస్ పురం మండలం మిట్టపాలెం గ్రామంలో నారాయణస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పాములపాటి మాధవ ప్రసాద్, రమణమ్మ ల దంపతుల సారధ్యంలో సీతారాముల వారి కళ్యాణం కనుల పండువగా శనివారం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం చైర్మన్ కొమ్మినేని ఆదినారాయణ, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డిలు పాల్గొని కళ్యాణం నిర్వహిస్తున్న పాములపాటి మాధవ ప్రసాద్ దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ కమ్మవారి అన్నదాన సత్రం వైస్ ప్రెసిడెంట్ తాళ్ల వెంకటసుబ్బయ్య, మిట్టపాలెం సీతారాముల దేవస్థానం అధ్యక్షులు చలువాది తిరుపతయ్య,కొమ్మినేని వెంకటరావు, దార పనేని రాజేంద్రప్రసాద్, విశ్రాంత ఉపాధ్యాయులు కృష్ణ మోహన్ ,పాములపాటి లక్ష్మీనరసయ్య, ఆర్ కే పల్లి మాజీ సర్పంచ్ చావా సుబ్బయ్య, కోయిలంపాడు తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు బాలకేశవరెడ్డి, తదితర గ్రామస్తులు, భక్తులు పాల్గొని సీతారాముల వారి కళ్యాణ మహోత్సవాన్ని కనులారా తిలకించి తరించారు.

అమ్మకు వందనం మున్సిపల్ కార్మికులకు వర్తింప చేయాలి

ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ కె కాసిం డిమాండ్

విశాలాంధ్ర-మార్కాపురం : అధికారంలోకి వచ్చిన ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన తల్లికి వందనం పథకం ఆప్కాస్ లో ఉన్న మున్సిపల్ కార్మికులందరికీ వర్తింపజేయాలని ఏఐటీయూసి జిల్లా కార్యదర్శి ఎస్ కె కాసిం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సమావేశం శనివారం స్థానిక పూల సుబ్బయ్య శాంతి భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా కాసిం మాట్లాడుతూ ఎన్నికల ముందు సూపర్ సిక్స్‌లో ఒకటైన అమ్మకి వందనం పథకం చదువుకుంటున్న పిల్లలందరికీ అమలు చేస్తామని ప్రభుత్వం గొప్పలు చెబుతుందని, అయితే మున్సిపల్ కార్మికుల పిల్లలకు ఈ పథకాన్ని అమలు చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ కార్మికులను అర్హులుగా ప్రకటించి అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమ్మె కాలంలో మున్సిపల్ కార్మికులందరినీ ప్రభుత్వ పథకాలకు అర్హులుగా చేస్తామన్న ప్రభుత్వం ఆచరణలో మాత్రం అమలు చేయడం లేదన్నారు. పారిశుధ్య కార్మికుల సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతుందని అన్నారు. అలాగే ఇంజనీరింగ్ కార్మికుల జీతాలు పెంపుదలకు సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. మున్సిపల్ కార్మికులకు రావలసిన డబ్బులు, చెప్పులు, బట్టలు, కుట్టు కూలీ, నూనెలు, టవల్స్ తదితర బకాయిలను వెంటనే చెల్లించాలని ఆయన కోరారు. కార్మికులకు అవసరమైన పరికరాలు చీపుళ్లు సరఫరా చేయాలని, డంపర్ బాక్సులు పెంచి కార్మికులకు పని భారం తగ్గించాలని, ట్రాక్టర్లకు ఇద్దరు వర్కర్ల బదులు 5 గురు వర్కర్లను వినియోగించాలని, జనాభా పెరుగుదలకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ అయిన కార్మికుల స్థానంలో బదిలీ కార్మికులను ఆప్కాసులోకి చేర్చాలని ఏఐటీయుసి జిల్లా కార్యదర్శి ఎస్ కె కాసిం ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వేమా వెంకటేశ్వర్లు, నాయకులు దుప్పట్ల కాశయ్య, చెన్నమ్మ తదితర కార్మికులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ప్రాధాన్యత :ఎమ్మెల్యే ఉగ్ర

విశాలాంధ్ర-పామూరు : రాష్ట్రంలో విద్యాభివృద్ధిని పెంపొందించాలని లక్ష్యముతో కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తున్నదని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర అన్నారు. శనివారం మండలంలోని నర్ర మారెళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షూస్, బెల్టు, టై, పుస్తకాలతో కూడిన కిట్ ను విద్యార్థినీ విద్యార్థులకు ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను సరి చేస్తూ తెలుగు, ఇంగ్లీష్

మాధ్యమాలలో విద్యాబోధన చేయుట, ఒక ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్న తల్లికి వందనం, సన్న బియ్యం మధ్యాహ్న భోజనం, ఉపాధ్యాయుల నియా మకం, మెరుగైన వసతులతో నాణ్యమైన విద్య ను విద్యార్థులకం దించి ప్రైవేట్ బదులకు మించి ప్రభుత్వ బదులలో ఉత్తమ ఫలితాలను సాధించుటకు విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబు కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఎల్ ఎన్ పురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు చౌదరి తదితరులు పాల్గొన్నారు.

సీతారాముల కళ్యాణ మహోత్సవం

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని నర్ర మారెళ్ళ గ్రామంలో సీతారాముల కళ్యాణం కనుల పండువగా శనివారం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఉగ్ర నరసింహారెడ్డిని శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ గుంటుపల్లి దశరథ రామయ్య, ఎంపీటీసీ బొల్లా నరసింహారావు చౌదరి, పడుచు మల్లి ప్రభాకర్ చౌదరి,పువ్వాడి బిల్డర్ వెంకటేశ్వర్లు, పువ్వాడి రామారావు, గుంటుపల్లి శ్రీనివాసులు పాల్గొన్నారు.

యోగతో ఆరోగ్యకరమైన జీవితం

విశాలాంధ్ర-పామూరు రూరల్ : దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరూ యోగా సాధన చేస్తే ఆరోగ్యకరమైన జీవితం సాకారమవుతుందని మండల తహసిల్దార్ ఆర్ వాసుదేవరావు అన్నారు. 21న అంతర్జాతీయ యోగా దినోత్సవ సన్నాహక ఏర్పాట్లలో భాగంగా శనివారం ఉదయం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యోగా సాధన నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రియల్ బ్రహ్మయ్య, కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు, ఎంపీటీసీ బొల్లా నరసింహారావు చౌదరి, పంచాయతీ కార్యదర్శి జి అరవింద రెడ్డి, సిఐ భీమా నాయక్, ఎస్సై టి కిషోర్ బాబు, పట్టణ టిడిపి ఉపాధ్యక్షులు ఇర్రి కోటిరెడ్డి, సచివాలయం సిబ్బంది, పాల్గొన్నారు.

నూతన వ్యవసాయాధికారి బాలక్రిష్ణనాయక్

విశాలాంధ్ర-దొనకొండ: దొనకొండ మండల నూతన వ్యవసాయాధికారిగా వి.బాలక్రిష్ణనాయక్ నియమితులయ్యారు. దర్శి మండలం నుంచి బదిలీపై దొనకొండకు వచ్చిన తాను ఎల్లవేళలా రైతులకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలు అందరికి అందేలా, సమస్యలు పరిష్కరిస్తానన్నారు. నేటి వరకు పని చేసిన ఎన్.లక్ష్మీ నారాయణ పెద్దారవీడు మండలానికి బదిలీపై వెళ్లారు. గత మూడేళ్ళు తనకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.

యోగతో జీవనం

విశాలాంధ్ర-తాళ్లూరు: యోగాతో జీవనం ఎంతో మెరుగుపడుతుందని వక్తలు అన్నారు. మండలంలోని అన్ని పంచాయతీల పరిధిలో శనివారం యోగాభ్యాసంపై అవగాహన తరగతులు నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ దార హనుమంత రావు, తహసీల్దార్ సంజీవరావు, ఎంఈఓ-2 సుధాకరరావులు పాల్గొని యోగాభ్యాసం విశిష్టతను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య ఆంధ్ర సాకారం దిశగా వడి వడిగా అడుగులు వేస్తూ ప్రతి ఒక్కరికి క్రమ శిక్షణతో కూడిన జీవనాన్ని అలవాటు చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం ఆయా పంచాయతీలలో, పాఠశాలలో చేస్తున్న యోగా భ్యాసంపై గ్రామకార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు.

దేవదాయ భూముల కౌలు వేలం

విశాలాంధ్ర-తాళ్లూరు: మండలంలోని పలు దేవాలయాల భూములకు బహిరంగ కౌలు వేలం పాటలను శనివారం నిర్వహించారు. శివ రామపురం వేణుగోపాల స్వామి ఆలయంలో అగస్త్యేశ్వర ఆలయంకు చెందిన 28.72 ఎకరాల భూమి 8 బిట్లకు , రామబద్రాపురంలో కోదండ రామస్వామి దేవస్థానంకు చెందిన 14.32 ఎకరాల భూమి 8 బిట్లకు వేలం కౌలు పాటను నిర్వహించారు. అగస్త్యేశ్వర స్వామి ఆలయంకు గత సంవత్సరం రూ. 2,99,500 కౌలు పలుకగా, ప్రస్తుతం రూ. 4,25,500 కౌలుకు రైతులు పాడుకున్నారు. అదేవిధంగా కోదండరామ స్వామి ఆలయంకు గత సంవ త్సరం రూ. 1,48,500కు కౌలు పాడుకోగా, ప్రస్తుతం రూ. 1,51,600లు కౌలుకు రైతులు పాడుకున్నారు. దేవస్థాన జె పంగులూరు గ్రూప్ దేవస్థాన కార్యనిర్వాహాధికారి యు శ్రీనివాస రావు, కార్యనిర్వాహణాధికారి జి వాసు బాబు, సిబ్బంది ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయాలి

విశాలాంధ్ర-సి ఎస్ పురం : పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని సీపీఐ మండల కార్యదర్శి ఎస్ కే వై పెద్ద మస్తాన్ డిమాండ్ చేశారు. మండలంలో దర్శి తిమక్క పల్లె గ్రామ శాఖ సమావేశం మండల సిపిఐ సహాయ కార్యదర్శి గువ్వల నరసింహులు అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమావేశంలో మండల కార్యదర్శి కార్యదర్శి పెద్ద మస్తాను హాజరై మాట్లాడుతూ ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంత ప్రజలు రైతులు తగినంత వర్షపాతం లేక భూములు ఎడారిగా మారి జీవించుటకు ఎలాంటి ఆధారం లేక ప్రజలు గ్రామల్లో నిత్యం అవస్థలు పడుతున్నారన్నారు. ఇతర జిల్లాలు, రాష్ట్రాలకు వలసలు పోతూ ఉర్ల ఉర్లు కాళీ అవుతున్నాయని ప్రస్తు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి 30 సవత్సరం అవుతుందని అప్పటి నుండి ఇప్పటి వరకు ఎన్ని ప్రభుత్వాలు మారిన ప్రాజెక్టు పూర్తి కాలేదని ఎన్నికల ముందు ముఖ్య మంత్రి చంద్రబాబు కూటమి ప్రభుత్వం ఆధికారంలోనికి వస్తానే పూర్తి చేస్తామని చెప్పారని గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంత్రివర్గ బడ్జెట్లో అరకొర నీదులు కేటాయించారని భారత కమ్యూనిస్ట్ పార్టీ సీపీఐ పశ్చిమ ప్రాంత రైతులు ప్రజలు ఉద్యమాలు చేసినప్పటికి ప్రభుత్వం స్పందనలేదని నిత్యం కరువుతో గ్రామాల్లో వలసలు పెరుగుతున్నాయన్నారు. ప్రకాశం జిల్లా శాసనసభ సభ్యులు మంత్రులు ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు వెనుకబడిన జిల్లాపై పత్యేకంగా దృష్టి పెట్టాలని కోరారు. కేవలం 4 వేల కోట్లు కేటయించి తగినంత వర్షపాతం లేక నీత్యం ఈ ప్రాంత ప్రజలకు రైతులకు తాగు సాగునీరు అందించాలని ఎడారిగా మారిన ఈ ప్రాంత భూములను సాగులోనికి తీసుకువచ్చివలసలు నివారించాలని ఈశాఖ సమావేశంలో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కార్యదర్శి యస్ కే మౌలాలి షేక్ నాయిబ్ రసూల్ ఆది లక్ష్మమ్మ గోవిందు ఎసుపాధం తదితరులు పాల్గొన్నారు.

మద్యపానంపై అవగాహన

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : పట్టణంలోని ఎస్సీబీసీ కాలనీలో ఉన్న వెలుగు కార్యాలయంలో ప్రొవిజనల్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మద్యపానంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఒంగోలు డిపిఓ షేక్ అయేషా బేగం మాట్లాడుతూ, కుటుంబ శ్రేయస్సు కోసం మహిళల దృష్టి ఎంతో అవసరమని వివరించారు. ఆమె మాట్లాడుతూ మద్యపానం, గంజాయి, ఇతర చెడు అలవాట్లు కుటుంబాలను నాశనం చేస్తాయని, అలాంటి అలవాట్ల కుటుంబ సభ్యులను శాంతంగా, తల్లిదండ్రులుగా మారుస్తూ మాట్లాడి మార్గదర్శనం చేయాలని సూచించారు. పిల్లలు స్కూల్ నుంచి వచ్చిన తర్వాత వారి బ్యాగులు, పుస్తకాలు, ప్రవర్తనను గమనించాలని, వారు ఎవరితో తిరుగుతున్నారు, వారి స్నేహితుల ప్రభావం ఎలా ఉందో తల్లిదండ్రులు జాగ్రత్తగా చూడాలని సూచించారు. మద్యపానానికి బానిసైన వ్యక్తులను అవసరమైతే రీ-ఎడక్షన్ కేంద్రాల్లో చేర్పవచ్చుని, లేకుంటే వారి విషయాన్ని ప్రొవిజనల్ ఎక్సైజ్ సీఐకు తెలియజేస్తే ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉచిత పునరావాస కేంద్రాల్లో చేర్పించబడతారని ఆమె స్పష్టం చేశారు.

వైభవంగా సీతారాముల కల్యాణం

విశాలాంధ్ర-సి ఎస్ పురం : మండలంలోని మిట్టపాలెం గ్రామంలో శ్రీ నారాయణస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పాములపాటి మాధవ ప్రసాద్, రమణమ్మల దంపతుల ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణం వైభవంగా శనివారం నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సవ కార్యక్రమానికి మహిళలు పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు . మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ కనిగిరి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ దారపు నేని చంద్రశేఖర్ కొమ్మినేని వెంకటరావు,ఆర్ కే పల్లి మాజీ సర్పంచ్ చావా సుబ్బయ్య, కోయిలం పాడు తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు బాలకేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు .

పేస్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలకి సంబంధించి తృతీయ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం 14 , 2025 ఎస్ జి వి ఎస్ కన్వెన్షన్‌లో ఘనంగా నిర్వహించినారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల వైస్ చైర్మన్ శ్రీ మద్దిశెట్టి వాసు బాబు, ఎం.ఎస్ సుబ్రహ్మణ్యం (డెలివరీ హెడ్ టిసిఎస్), శరణం నరేంద్ర కుమార్ (వైస్ చైర్మన్ సిబిఐ ఆంధ్ర ప్రదేశ్), కల్లూరి శ్రీనివాసరెడ్డి (డైరెక్టర్ - సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో ముందుగా కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ అతిథులకు పుష్పగుచ్ఛాలు , పూలమాల , జ్ఞాపికలతో సత్కరించి సభకు పరిచయం చేశారు . పరీక్షా నియంత్రణాధికారి జి.ఇ.బాబు అధ్యాపకులను, తల్లిదండ్రులను, పట్టభద్రులందరికీ స్వాగతం పలికి సభను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ మద్దిశెట్టి వాసు బాబు మాట్లాడుతూ విద్యార్థులను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల నిబద్ధత విలువలను పాటించారని అలాగే కళాశాల నుండి గ్రాడ్యుయేట్స్ అయినా ప్రతి ఒక్కరిని అభినందించారు. ముఖ్యఅతిథిగా హాజరైనఎం.ఎస్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ యువ ఇంజనీర్లు సరైన కెరీర్ ని ఎంచుకొని అందుకు తగిన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలియజేశారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ శ్రీ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ మా కళాశాలలో నాణ్యమైన ఇంజనీరింగ్ విద్యతోపాటు ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్య శిక్షణను మొదటి సంవత్సరం నుంచి కల్పిస్తున్నారన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి మాట్లాడుతూ పట్టభద్రులందరినీ అభినందిస్తూ మీ యొక్క తెలివితేటలు, విద్యా సమాజానికి, దేశ అభివృద్ధికి ఉపయోగపడాలని తెలియజేశారు. కళాశాల పరీక్షా నియంత్రణాధికారి జి.ఇ.బాబు మాట్లాడుతూ 2025 అకాడమిక్ ఇయర్లో ఫైనల్ ఇయర్ చదివి ఉత్తీర్ణులైన కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ , ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ , ఐటి , ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ బ్లాక్ చైన్ టెక్నాలజీ, మెకానికల్ , సివిల్ , అలాగే మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ , మాస్టర్ ఆఫ్ టెక్నాలజీ సహా వివిధ శాఖలకు చెందిన 1100 మంది బి. టెక్ మరియు ఎం. టెక్ విద్యార్థులకు డిగ్రీ పట్టాలను అందజేయడం సంతోషంగా ఉన్నదని హర్షం వ్యక్తం చేశారు. కళాశాల డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ శ్రీమతి కె రూప అకేష్ మాట్లాడుతూ కాలేజ్ ప్లేస్‌మెంట్ సెల్ ద్వారా, 30 ప్రసిద్ధ సంస్థలలో అర్హత కలిగిన గ్రాడ్యుయేట్లలో 70% మంది ఉన్నత ఉద్యోగాలను సాధించారని హర్షం వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం విద్యార్థులు సాఫ్ట్వేర్ ఉద్యోగాలకు సమానంగా కోరు కంపెనీలో ఉద్యోగాలు సాధించడం చాలా ఆనందంగా ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది, 2021, 2022 అడ్మిషన్ బ్యాచ్‌ల విద్యార్థులు పాల్గొని తృతీయ గ్రాడ్యుయేషన్ డేని ఘనంగా విజయవంతం చేశారు.

యోగా చేయండి ఆరోగ్యంగా ఉండండి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : ప్రతి ఒక్కరు యోగా చేసి ఆరోగ్యంగా ఉండాలని మండల తహసీల్దార్ అవుల సురేష్ పేర్కొన్నారు. ఈనెల 21 నా యోగా దినోత్సవ సన్నాహక ఏర్పాట్లు లో భాగంగా శనివారం మండలంలోని అన్ని గ్రామ సచి వాలయాలు ప్రభుత్వ పాఠశాలలో యోగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ యోగా చేయడం వలన మానసిక శారీరక ఉల్లాసం ఉంటుందని అందరూ యోగ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తహసీల్దార్ అరుణ వీఆర్వో దిలీప్ కుమార్ గ్రామ సచివాలయ సిబ్బంది ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు యోగ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

యోగా చేయడం అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : ప్రతి ఒక్కరూ యోగా చేయడం అలవర్చుకోవాలని మండల తహసీల్దార్ కే వెంకటేశ్వరరావు అన్నారు. యోగా వారోత్సవాలలో భాగంగా శనివారం సచివాల యంలో ఏర్పాటుచేసిన యోగా సనాల్లో కార్యక్రమంలో భాగంగా ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ యోగా చేయడం ద్వారా మానసిక రుగ్మతలు తొలగుతా యని, ప్రజలంతా సంతోషంగా, ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. మానవ జీవనశైలి ఆయుషు పెంపొందుతుందని ప్రతి ఒక్కరు యోగా చేయడం అలవరచు కోవాలని కోరారు. మానసిక ఉల్లాసం ముఖం తేజస్సు ఉంటుం దన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ మండలనాయకులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-దర్శి : దరిశి నగరపంచాయతీలో ఔట్సోర్సింగ్ కార్మికుడుగా పనిచేస్తున్న బోడెపోగు రాంబాబు శుక్రవారం గుండెపోటుతో మృతి చెందరు.నీరు పేద కుటుంబ యజమానిని కోల్పోయి, దిక్కుతోచని స్థితిలోవున్న కుటుంబసభ్యులు తల్లీకూతు ర్లిద్దరినీ, మానవత స్వచ్ఛంద సేవాసంస్థ ప్రతినిధులు కలిసి, వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, మానవత సంస్థ రూ.5000 వేల చెక్కును అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో, సంస్థ ప్రతినిధులు కపురం శ్రీనివాసరెడ్డి, దనిరెడ్డి వెంకటరెడ్డి, గొర్రెపాటి వేణు,అడపాల.గణేష్, జె.సుశీలమ్మ, రోషారావు ,జూపల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

యోగాంధ్ర మాక్ డ్రిల్

విశాలాంధ్ర-దర్శి : రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 21వ తేదీన నిర్వహించె యోగాంధ్ర దినోత్సవంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం దర్శి పురపాలక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని 51చోట్ల యోగ దినోత్సవన్నీ నిర్వహించారు. ఈ కార్యక్రమం పట్టణ ప్రజలు, తహసీల్దార్ పి శ్రావణ్ కుమార్, నగర కమిషనర్ మహేశ్వర రావు, యోగ ట్రయినర్ గొర్రెపాటి వేణు,పలువురు పురపాలక సంఘం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బాధితుడికి ఫోన్ అందజేత

విశాలాంధ్ర-సిఎస్ పురం : ఈ నెల 2న సిఎస్పురం మండలం మిట్టపాలెం గ్రామానికి చెందిన పదుచూరి మోసే తన ఫోను పోగొట్టుకున్నాడు ఫోను పోగొట్టుకున్న మోసే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా స్థానిక ఎస్సై వెంకటేశ్వరా నాయక్ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి పోయిన ఫోను కనిపెట్టి శనివారం ప్రియాదారుడు మోసే కు అందజేశాడు పోగొట్టుకున్న ఫోన్ ను తనకు తిరిగి అందజేసినందుకు ఎస్ఐ వెంకటేశ్వరా నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర - అద్దంకి : యోగా చేయడం వలన సంపూర్ణ ఆరోగ్యంతో పాటు మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉంటారని మున్సిపల్ కమిషనర్ రవీంద్ర అన్నారు. అంతర్జాతీయ యోగాంధ్ర కార్యక్రమాలలో భాగంగా శనివారం అద్దంకిలో యోగాంధ్ర అవగాహన ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని మెయిన్ రోడ్ లో ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరు దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని కమిషనర్ సూచించారు. ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా అద్దంకిలో ఐదువేల మందితో యోగా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు మున్సిపల్ సచివాలయ ఉద్యోగులు సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

పంగులూరులో యోగాంధ్ర ర్యాలీ

విశాలాంధ్ర - జె.పంగులూరు : ఈనెల 21న జరుగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆదేశముల మేరకు యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం మండల ప్రధాన కేంద్రం జె.పంగులూరులో ర్యాలీ కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో స్వరూపరాణి మాట్లాడుతూ యోగా మానవుల ఆరోగ్యానికి మానసిక వికాసానికి ఎంతగానో దోహదపడుతుందని, దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమంపై దేశ ప్రధానిమోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యోగాడేని ఈనెల 21న ఘనంగా నిర్వహించాలని ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారన్నారు. వారి స్ఫూర్తితో మండలంలో ప్రజలకు యోగాపై అవగాహన కల్పించేందుకు ఈ ర్యాలీ నిర్వహిం చామన్నారు. 21 యోగాడేలో మండలంలోని ప్రతి ఒక్కరు తప్పక పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ (ఆయుష్) పి.కృష్ణ కుమార్ , డిప్యూటీ యం.పి.డి.ఓ. కె.సుమంత్, మండల విద్యాశాఖాధికారి జి.వీరాంజనేయులు , హౌసింగ్ ఏఈ టి.కిషోర్ బాబు, పంగులూరు-1 పంగులూరు-2 గ్రామ సచివాలయముల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాగర్లమూడిలో యోగాపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని జాగర్లమూడి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి శరత్ కుమార్ ఆధ్వర్యంలో యోగ పై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగ అందరి జీవితాల్లో భాగం కావాలని ఒత్తిడి నుంచి ఉపశమనం పొందాలంటే యోగ సాధన ప్రతి ఒక్కరికి తప్పనిసరని, ప్రజలకు యోగాతోనే సంపూర్ణఆరోగ్యం సాధ్యమవుతుందన్నారు. ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రజలందరూ పాల్గొనాలన్నారు. యోగ సాధనతో శరీర దృఢత్వంతో పాటు మానసికఆనందాన్ని పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో, వీఆర్వో సాలని కోటేష్ సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

మైనర్ కాలువకు మరమ్మతులు

విశాలాంధ్ర - సంతమాగులూరు : మండలంలోని తంగేడుమల్లి-2 డబ్ల్యూయూఏ మైనర్ కాలువ మరమ్మతులకు మోక్షం లభించింది. శనివారం సంతమాగులూరు మండల డీసీ ప్రెసిడెంట్ కామాను శ్రీనివాసరావు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొన్ని సంవత్సరాలుగా కాలువలో నీటి సరఫరా లేని పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్యతో ఆయకట్టు పరిధిలోని రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇదే విషయాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. స్పందించిన మంత్రి వెంటనే రూ. 6.70లక్షలు నిధులను మంజూరు చేశారు. ఎన్నెస్పీ అధికారులతో కలిసి మరమ్మతులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఇది పూర్తయితే 3వేల ఆయకట్టు సంతమాగులూరు చెరువు నుంచి బండివారిపాలెం వరకు) రైతులకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నెస్పీ జేఈ వేణు, వర్క్ ఇన్ స్పెక్టర్ ఆంజనేయులు, తంగేడుమల్లి-2 డబ్ల్యూయూఏ ప్రెసిడెంట్ ఈ.పూర్ణయ్య, మాజీ డీసీ ప్రెసిడెంట్ జె.రాంబాబు, మాజీ డబ్ల్యూయూఏ ప్రెసిడెంట్ ఐ.శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు బానిసలు కావొద్దు : జడ్పీటీసీ

విశాలాంధ్ర - నిజాంపట్నం : మద్యం, మాదకద్రవ్యాలకు బానిసలుగా మారితే కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయని, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని వాటిని అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య హితవు పలికారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కేర్ కార్యక్రమంలో భాగంగా జిల్లా - నగరం ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిజాంపట్నం పంచాయతీ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కొందరు యువత గంజాయి, డ్రగ్స్, మద్యం మత్తులో పడి జీవితాలను అంధకారంలో నెట్టి వేసుకుంటున్న పరిస్థితులు నెలకొన్నాయని చెప్పారు. యువత వాటి జోలికి వెళ్లకుండా తమ జీవితాలను బంగారుమయం చేసుకోవాలని సూచించారు. బాపట్ల జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ అధికారి బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్, మద్యంలను అక్రమ రవాణా చేస్తున్న వారిని వదిలి పెట్టే ప్రసక్తేలేదన్నారు. అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు. మీరు ఉంటున్న ప్రాంతాల్లో మాదకద్రవ్యాలను సరఫరా చేస్తున్నట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలని, వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అనంతరం 'డ్రగ్స్ తరిమేద్దాం..ఆరోగ్య సమాజం నిర్మిద్దాం' అనే నినాదంతో ర్యాలీ నిర్వహించిన అనంతరం ప్రతిజ్ఞ చేయించి ప్రజల్లో చైతన్యం నింపారు. ఈ కార్యక్రమంలో నగరం ఎక్సైజ్ సీఐ మార్టూరి రామ్ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి మోడి శ్రీనివాసరావు, సర్పంచ్ పోలేరమ్మ, వీఆర్వో ఆంజ నేయులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఐ గ్రామశాఖ కార్యదర్శిగా బొజ్జా ముత్యాలు

విశాలాంధ్ర -బాపట్ల రూరల్ : బాపట్ల మండలం చుందూరుపల్లి సీపీఐ గ్రామశాఖ కార్యదర్శిగా బొజ్జా ముత్యాలును శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చుందూరుపల్లి గ్రామంలో సీపీఐ గ్రామ మహాసభ జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ మాట్లాడుతూ కార్మిక కర్షక కూలీలకు కోసం ఏర్పడిన సీపీఐ 100 ఏళ్లుగా పోరాటం చేసి పేదల పక్షాన నిలిచిందన్నారు. సీపీఐ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. రానున్న రోజుల్లో పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేఖ పనులను తిప్పికొట్టేందుకు సన్నద్ధం కావాలని సింగరకొండ పిలుపునిచ్చారు. అనంతరం గ్రామ శాఖ కార్యదర్శిగా బొజ్జ ముత్యాలు సహాయ కార్యదర్శిగా పోట్లూరి ఏసోబులను ఏకగ్రీవంగా ఎన్నుకోకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వేటగిరి శ్రీనివాసులు, సీపీఐ మండల నాయకులు పోట్లూరి అంకమ్మరావు, బొజ్జ ముత్యాలు, ఏసుబాబు, సురేంద్ర, ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తలకు నోటిఫికేషన్ జారీ

విశాలాంధ్ర - యద్దనపూడి : జిల్లా వైద్య శాఖధికారి పరిధిలోని యద్దనపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న ఆశా వర్కర్లకు నోటిఫికేషన్ ప్రభుత్వం విడుదల చేసింది. యద్దన పూడి -1 (ఎస్సీ), పెద్ద జాగర్లమూడి-1 (ఓ.సి)గ్రామాలలో ఆశా కార్యకర్తల ఒక్కోటి చొప్పున కాళీల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేశారు. ఎన్ హెచ్ఎం కాంట్రాక్టు ప్రాతిపదికన తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. కనీస అర్హతలు వివాహిత, విడో, విడాకులు పొందిన భర్త నుండి విడిగా నివసిస్తున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. వయసు 25 నుండి 45 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలి 10 తరగతి పాస్ అయి ఉండి , దరఖాస్తు చేస్తున్న మహిళా ఆ గ్రామం కోడలు అయివుండాలన్నారు.18 సాయంత్రం 5 గంటల లోపు యద్దనపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నందు తమ దరఖాస్తు ఇవ్వాలన్నారు. గ్రామ ఆరోగ్య పరిశుభ్రత కమిటీ. వీహెచ్ఎస్సీ ద్వారా అర్హత గల అభ్యర్థులను మెరిట్ ఆధారంగా అధికారులు నియమించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకోను అభ్యర్థులు సంబంధిత దరఖాస్తును గ్రామ సచివాలయం ఏఎన్ఎం వద్ద తీసుకుని వెళ్లాలన్నారు.

ప్రపంచ రక్తదాతల దినోత్సవం

విశాలాంధ్ర - అద్దంకి : రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో శనివారం స్థానిక గీతా మందిరంలో ప్రపంచ రక్త దాతల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇప్పటివరకు 30 సార్లు రక్తదానం చేసిన సీనియర్ రొటేరియల్ నాగినేని రామకృష్ణను రోటరీ సభ్యులు సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ కావూరి రవిచంద్ర మాట్లాడుతూ రక్తదానం మీద ప్రజలు అపోహల వీడి ఆరోగ్యంగా ఉన్న ప్రతి వారు సంవత్సరానికి 2సార్లు రక్తదానం ఇవ్వాలి అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, కార్యదర్శి చుండూరి మురళి ట్రెజరర్ మల్లాది శ్రీనివాసరావు, రొటేరియన్లు పుట్టం రాజు శ్రీరామచంద్రమూర్తి, సంధి రెడ్డి శ్రీనివాసరావు, మహమ్మద్ రఫీ ,అంజద్ భాష, మన్నం త్రిమూర్తులు, తమ్మన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం

విశాలాంధ్ర – బాపట్ల టౌన్ : రక్తదానం మరొకరికి ప్రాణ దానమని పివిఎస్ కే కాలేజ్ ఆఫ్ నర్సింగ్ కాలేజీ చైర్మన్ పేర్లి సునీల్ అన్నారు.ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా బాపట్ల పట్టణంలోని బాపట్ల ఏరియా ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ప్రారంభించారు. ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా బాపట్ల ఏరియా హాస్పిటల్ సిబ్బంది పేర్లి సునీల్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ విద్యార్థులు కలిసి బాపట్ల పట్టణం లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాల సామాజిక స్పృహ కలిగి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమ న్నారు. ఈ కార్యక్రమంలో డాక్టరు రూప ప్రియాంక, నర్సింగ్ సూపరింటెండెంట్ కె వరలక్ష్మి సీనియర్ నర్సులు మంజిరి, వి. వరలక్ష్మి పివిఎస్కే కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ట్యూటర్ సుష్మ, నర్సింగ్ విద్యార్థినులు పాల్గొన్నారు.

యోగ ర్యాలీ

విశాలాంధ్ర – చీరాల రూరల్ : చీరాల మండలం తోటవారి పాలెం గ్రామ పంచాయతీలో యోగ డే ర్యాలీ నిర్వహించారు. 21న అంతర్జాతీయ యోగ డేను విశాఖపట్నంలో నిర్వహించనున్న సందర్భంగా ముందస్తు ప్రచారాన్ని నిర్వహించారు. యోగా విశిష్టతను వివరిస్తూ యోగా చేయటం వల్ల కలుగు మానసిక ప్రశాంతత, ఆరోగ్య ప్రయోజనాలు వివరిం చారు. గ్రామ ప్రజలను చైతన్య పరుస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి మేడికొండ భారతి, సచివాలయ సిబ్బంది, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గూడూరు శివరాం ప్రసాద్, తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు బూదాటి నాగేశ్వర రావు, బడిగింజల నాగరాజు, నాదెండ్ల సురేష్, తదితరులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

యోగాతో మానసిక వికాసం

విశాలాంధ్ర – నిజాంపట్నం : యోగాతో మానసిక వికాసం కలుగుతుందని జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య అన్నారు. శనివారం నిజాంపట్నంలో ఎంపీడీవో ఎస్.నాగలక్ష్మి అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి మోడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహిం చిన యోగాంధ్ర ర్యాలీలో ముఖ్య అతిథిగా జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య పాల్గొని మాట్లాడారు. యోగాతో మానసిక పరిపక్వత రావడమే కాకుండా శారీరక ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు. నేటి ఆధునిక కాలంలో ప్రతి ఒక్కరూ వత్తిడికి లోనవడంతో పలు అనారోగ్య సమస్యలు వస్తున్నాయని చెప్పారు. ఉదయం సాయంత్రం క్రమం తప్పకుండా యోగ సాధన చేస్తే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుం దన్నారు .ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే నిత్యం యోగా సాధన చేయడం ఎంతో అవసరమని అందుకు గాను యోగాను నిత్య జీవితంలో ఒక భాగంగా చేసుకొని ప్రతి రోజు కొంత సమయాన్ని యోగాకు తప్పనిసరిగా కేటాయించి యోగాసనాలు చేయాలని, దీంతో శరీరానికి చాలా రకాలుగా ప్రయోజనాలు కలుగుతాయని, ముఖ్యంగా శరీరం యాక్టివ్‌గా ఉండడమే కాకుండా ఫిట్‌గా తయారవుతుందన్నారు. అనంతరం మానవ హారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోలేరమ్మ, సచివాలయం సెక్రటరీలు జమీర్, హుస్సేన్, రమేష్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

యోగపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర – పర్చూరు : యోగ పట్ల ప్రజలు ఆసక్తి కలిగి ఉండాలని ఎంపీడీవో వి.ప్రద్యుమ్న కుమార్ తెలిపారు. యోగాంధ్ర-2025 కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని 20 గ్రామ సచివాలయాల పరిధిలోని ప్రజలకు యోగపై అవగాహనకు ప్లకార్డులతో ర్యాలీలు నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగ చేయాలని నిత్యం యోగా చేయడం ద్వారా మానసిక ఒత్తిడిలు తగ్గించుకోవచ్చని, దీర్ఘకాలిక వ్యాధులు నయం అవుతాయని తెలి పారు. ప్రభుత్వం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లోని ప్రజలకు యోగపై శిక్షణ యిస్తున్నారన్నారు. శిక్షణలో ప్రతి ఒక్కరూ పాల్గొని యోగాసనాలు నేర్చుకోవాలని, నిత్యం యోగ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇఓపిఆర్డి కె.సత్యనారాయణ, గ్రామ కార్యదర్శి మస్తానావు, వీఆర్వో వై శ్రీనివాస్ రావు, పంచాయతీ కార్యాలయ సిబ్బంది, సచివాలయాల సిబ్బంది , గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి

విశాలాంధ్ర – కర్లపాలెం : ఉపాధి హామీ పథకాలతో గ్రామాభివృద్ధికి సహకరించాలని ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు సూచించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలో ఎంపీటీసీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాండ్ర మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి అని పిలుపునిచ్చారు. పనిదినాలు ఎక్కువగా నమోదు చేసుకోవటం వలన ప్రజలకు మేలు జరగటమే కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా గ్రామానికి అభివృద్ధి కొరకు నిధులు కూడా మంజూరు చేస్తారన్నారు.పని పథకానికి అర్హులైన వారు వెంటనే జాబ్ కార్డుల కొరకు అప్లై చేసుకోవాలని సూచించారు.వార్షిక సామాజిక తనిఖీలో భాగంగా పటిష్ఠమైన ఆడిట్ నిర్వహించి లోటు పాట్లను సరిదిద్దుకునే విధంగా గ్రామస్తులకు అధికారులకు తెలియ జేసిన ఆడిట్ అధికారి సుదర్శన్‌కు ధన్యవాదాలు తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పై గ్రామస్తులను చైతన్య పరుస్తున్న జిల్లా స్థాయి అధికారి మహేష్ మండల స్థాయి అధికారి శివయ్యలను ఎంపీటీసీ సభ్యులు అభినందించారు. గ్రామ సభలో సెక్రెటరీ పి వెంకటేశ్వర్ రావు, టీడీపీ యూనిట్ ఇన్చార్జి మాదా శ్రీనివాసరావు, టీడీపీ గ్రామ పార్టీ ఇంచార్జీ మునిపల్లె చిన్న, జనసేన ఇన్చార్జి గరిగంటి శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు తాండ్ర శ్రీనివాసరావు, సాయన రాంబాబు, గ్రామస్తులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ద్విచక్రవాహనాల దొంగలు అరెస్టు : డీఎస్పీ

విశాలాంధ్ర – బాపట్ల టౌన్ : చెడు వ్యసనాలకు బానిసలై దొంగతనాలకు పాల్పడుతన్న ముఠాను బాపట్ల పట్టణ పోలీసులు చెక్ పెట్టారు. పట్టణంలోని గుంటూరు ఫ్లైఓవర్ దగ్గర గల చిల్లరగొల్లపాలెం వద్ద అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ. 6.45 లక్షల విలువ గల ద్విచక్ర వాహనాలు ఒక బంగారపు చైన్ స్వాధీనం చేసుకున్నారు. బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ రామాంజనేయులు శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ముద్దాయిలు కూలి పనులు చేసుకుంటూ చెడు వ్యసనాలకు బానిసై విలాసవంతమైన జీవితం కోసం డబ్బులు సంపాదించాలనే ఆశతో బాపట్ల, వెదుళ్ళపల్లి , చీరాలలోని ఏరియా మొత్తం 6 బైక్‌లను ,2 సవర్ల బంగారపు చైను, 1 వాటర్ మోటార్‌ను దొంగిలించారన్నారు. పట్టణంలోని జగనన్న కాలనీకి చెందిన పాలతోటి సురేష్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు అరెస్ట్ చేశామన్నారు. బాపట్ల పట్టణ సీఐ ఆర్. రాంబాబు అధ్వర్యంలో ఎస్ఐ విజయ కుమార్ , ఎస్ఐ చంద్రావతి, స్టేషన్ సిబ్బంది ప్రభాకర్ రావు, మనోజ్ , శ్రీనివాసరావు, పోతురాజు, కృష్ణ కిషోర్‌లతో ముద్దాయిలను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. పట్టణ సీఐ రాంబాబు నేతృత్వంలో కేసులో చాకచక్యంగా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన బాపట్ల టౌన్ ఎస్సై లు విజయ్ కుమార్, చంద్రావతి పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

చేనేతలకు ఉచిత విద్యుత్ సరఫరా చేయాలి

విశాలాంధ్ర – చీరాల రూరల్ : చీరాల మండలం దేవాంగపురి గ్రామ పంచాయితీ పరిధిలో జిల్లాస్థాయి చేనేతల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కొత్తపేట మాజీ సర్పంచ్ చుండూరు వాసు మాట్లాడుతూ చేనేతలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలని అన్నారు. చేనేతలు నేతపని వలన ఆరోగ్యం దెబ్బతిని అకాల మరణం పాలు అవుతున్నారని, ప్రభుత్వం బీమాను వారికి అందించి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. జీవనోపాధి మెరుగు పరచడానికి ప్రభుత్వం రుణాలు అందించి వారి ఆర్థిక అభివృద్ధికి సాయపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాంగకార్పొరేషన్ మాజీ చైర్మన్ బీరక సురేంద్ర, నాగేశ్వరరావు, భుజంగరావు, చేనేత సామాజిక వర్గాల వారు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

విశాలాంధ్ర – అద్దంకి : మండలంలోని మణికేశ్వరం గ్రామంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో జరిగిన పనులు వాటి పరిస్థితి పని దినాలు గణాంకాల వివరాలను సోషల్ ఆడిట్ టీం ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఏపీవోలు గాయత్రి కోటేశ్వరి ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం దుకాణం లైసెన్స్ రద్దు

విశాలాంధ్ర – సంతమాగులూరు : మండల కేంద్రం సంతమాగులూరులోని బీపీఎల్/98 నంబరు గల మద్యం దుకాణం లైసెన్స్ రద్దు చేసినట్లు బాపట్ల జిల్లా ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ అధికారి బి.వెంకటేశ్వర్లు, అద్దంకి స్టేషన్ ఎస్సై ఎస్.హర్షవర్ధన్‌రెడ్డి శనివారం తెలిపారు. సంబంధిత దుకాణదారులు ప్రభుత్వానికి చెల్లింపు చేయాల్సిన లైసెన్స్ రుసుం చెల్లించని కారణంగా రద్దు చేశామని పేర్కొన్నారు. అదే షాపునకు తిరిగి వేలం జరిపేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. ఆసక్తిగల వారు ఈనెల 13 నుంచి 19లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మద్యం షాపుల వారు ప్రభుత్వ నిబంధనలు విధిగా పాటించాలని ఆదేశించారు.

కళ్యాణం శివకు జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర – అద్దంకి : జనసేన పార్టీ రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ కమిటీ చైర్మన్ కళ్యాణం శివశ్రీనివాసరావు జన్మదిన సందర్భంగా మంగళగిరి సెంట్రల్ పార్టీ ఆఫీస్‌లో బాపట్ల నియోజవర్గ నాయకులు విన్నకోట సురేష్ పార్టీ నాయకులతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజవర్గ నాయకులు కారుమూరి అంజినేష్, పసుపులేటి మహేష్, విష్ణుమొలకల చంద్రమోహన్, తిరుమలశెట్టి సాగర్, కంచర్లపల్లి నరేంద్ర, పెద్ది నాగు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహనకు పల్లెనిద్ర : డీఎస్పీ

విశాలాంధ్ర - చెరుకుపల్లి : చట్టాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకే ప్రభుత్వం పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహిస్తుందని రేపల్లె డీఎస్పి ఏ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం రాత్రి స్థానిక కస్తూరి వారి పేటలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా పోలీస్ వారికి ప్రజలు సహకరించాలన్నారు. పోలీసులు ప్రజలు కలిసి పని చేస్తేనే నేరాలను నియంత్రించేందుకు వీలు పడుతుందన్నారు. యువత ముఖ్యంగా విద్యార్థులు చెడు వ్యసనాల జోలికి వెళ్లకుండా భవిష్యత్తును నిర్మించుకోవాలన్నారు. త్రాగుడు, గంజాయి, డ్రగ్స్, బెట్టింగు, ఈవ్ టీజింగ్ వంటి కార్యక్రమాలకు దూరంగా ఉండాలన్నారు. పెద్దలు మైనర్లకు ద్విచక్ర వాహనాలను నడిపేందుకు ఇవ్వకూడదన్నారు. ఏదైనా ఊరు వెళ్ళేవారు ఇంటికి తాళం వేసి పోలీస్ స్టేషన్లో తెలియజేయాలన్నారు. గ్రామాలలో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు పోలీసులతో చేయి చేయి కలిపి ముందుకు సాగాలని స్నేహపూర్వక వాతావరణం లో ప్రజలతో పోలీసులు మెలగాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రేపల్లె రూరల్ సీఐ సురేష్, ఎస్సై టి అనిల్ కుమార్, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు సొంటి కోటయ్య, సుబ్బయ్య, బెల్లంకొండ ముక్తేశ్వరరావు, బెల్లంకొండ శ్రీనివాసరావు, సాంబశివరావు, కేసన్న వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే సూపరిపాలన సాధ్యం

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : కూటమి ప్రభుత్వంతోనే సూపరిపాలన సాధ్యం అని మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ తల్లికి వందనం పథకం అమలుతో రాష్ట్రమంతా సందడి వాతావరణం నెలకొందన్నారు. కూటమి ప్రభుత్వ ఏడాది సంబరం - తల్లులందరికీ పండుగ.. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికీ "తల్లికి వందనం". ఎన్నికల ముందు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలలో ఒకటైన ప్రధాన హామీ తల్లికి వందనంను ప్రజలు నమ్మి కూటమి ప్రభుత్వంకి బ్రహ్మరథం పట్టారన్నారు.ఆ నమ్మకాన్ని వమ్ము చేయక తల్లికి వందనం పథకం అమలు చేయటం రాష్ట్రంలో పండుగ వాతావరణం కనిపిస్తుందన్నారు. ఒక విషయం గుర్తుంచుకోవాలి వైసీపీ నాయకులు అంటే పార్టీ అధ్యక్షుడు నుంచి గ్రామస్థాయి నాయకులు వరకు ఈ పథకం విషయం చాలా విమర్శలు చేశారని వాటన్నింటినీ లెక్కచేయకుండా తనకు తెలిసిన విద్య మాటలతో కాదు చేతలతోనే చేసి చూపించిన మా నాయకుడు, విజనరీ లీడర్, సంపద సృష్టికర్త సీఎం చంద్రబాబు తనకు తానే సాటి అని చెప్పారు.విద్యా సంవత్సరం మొదలైన రోజే ఈ పథకం అమలుచేయటంతో పిల్లలు తల్లులు హర్షాతిరేకం వ్యక్తం చేస్తున్నారన్నారు విమర్శించిన వారు జేజేలు పలుకుతున్నారన్నారు గత ప్రభుత్వం రూ.42 లక్షల విద్యార్థులకు ఇస్తే, ఇప్పుడు మన కూటమి ప్రభుత్వం 67 లక్షల విద్యార్థులకు, పది వేల కోట్లకు పైగా భారీ నిధులు విడుదల చేయటం రాష్ట్ర చరిత్రలో, రాష్ట్రాల చరిత్రలోనే ఉండదన్నారు. గతంలో ఈ పథకం జనవరి నెలలో అమలు పరిస్తే అప్పుడు ఆ మొత్తం కోడిపందెలకు, మద్యం సేవించుటకు ఉపయోగించేవారు, ఇప్పుడు విద్యార్థుల స్కూల్ ఫీజులు, పుస్తకాలు, ఇతర అవసరాల కోసం ఉపయోగపడతాయని తల్లులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.ఒక్కరు ఉంటే 13000 ఇద్దరూ ఉంటే 26000 ముగ్గరు ఉంటే 39,000 నలుగురు ఉంటే 52,000 అలా ఒక్కొక్కరికి 13000 చొప్పున తల్లుల ఖాతాలో జమవుతున్నాయన్నారు. సీఎం చంద్రబాబు, శాసనసభ్యులు నరేంద్ర వర్మకు పాలాభిషేకం చేసి, వారికి కృతజ్ఞతాభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ కార్యదర్శి చందోలు రవికిరణ్, బర్మా జాన్‌బాబు, మహిళలు పాల్గొన్నారు.

మందుబాబు అడ్డా...ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ..!

విశాలాంధ్ర - దర్శి : ప్రభుత్వ అధికారుల అవసరాల నిమిత్తం నిర్మించబడిన దర్శి పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఇటీవల కొన్ని అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రబిందువుగా మారుతోంది. స్థానికుల సమాచారం ప్రకారం రాత్రిపూట అక్కడ మందుబాబుల తలపెట్టే రచ్చ, శబ్దాల హోరు, అనుమానాస్పద వ్యక్తుల రాకపోకలు పెరిగిపోతు న్నాయి. దీని వలన నిశ్చలమైన ఈ ప్రాంతం అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రం బిందువుగా మారుతోందని స్థానికులు వాపోతున్నారు. ప్రభుత్వ అధికారుల విశ్రాంతి కోసం ఏర్పాటు చేసిన ఈ గెస్ట్ హౌస్ కొందరు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు వెలుగు చూస్తున్నాయి. స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తూ పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ, సంబంధిత శాఖ నుంచి గానీ, పోలీస్ శాఖ నుంచి తగిన చర్యలు తీసుకోకపోవటం లేదని ప్రజా సొమ్ముతో నిర్మించిన భవనంలో ఇప్పుడు అక్కడ జరిగే అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారటం చాలా దురదృష్టకరమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితి పై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి గెస్ట్ హౌస్ వాడకంపై పర్యవేక్షణను పెంచి, సీసీ కెమెరాలు అమర్చాలి. అలాగే గెస్ట్ హౌస్ కేవలం అధికారిక ప్రయోజనాల కోసమే వినియోగించ బడేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు భద్రతగా నివసించే హక్కును పరిరక్షించాలంటే, ఇలాంటి గెస్టుహౌస్‌లు అసాంఘిక కార్యకలాపాలకు వేదికగా మారకుండా పర్యవేక్షణ కఠినంగా ఉండాలని స్థానికులు కోరుతున్నారు.

ఏఈ కార్యాలయం తెరచుకొనేది ఎప్పుడు ?

దర్శి ఆర్ అండ్ బి శాఖ ఏఈ కార్యాలయం గత కొంత కాలంగా నిత్యం మూతవేసి ఉంటుంది. ఈ కార్యాలయానికి ఏఈ తోపాటు ఒక అటెండర్ కూడా ఉన్నారు. అయినప్పటికీ ఈ కార్యాలయం ఎప్పుడూ మూత వేసుకుంటుంది కార్యాలయంలో పనిచేసే అసిస్టెంట్ ఇంజనీర్, అటెండర్‌లు స్థానికంగా ఉండి పనిచేయాల్సి ఉంటుంది. కానీ ఈ నిబంధనలను సంబంధిత అధికారి తుంగలోతొక్కారు ఆయన ఇష్టానుసారం విధులకు హాజరవుతూ ఉంటారు. ఆయన పై అధికారులు సైతం ఆయనపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో అధికారి ఆటలు సాగుతున్నాయి. గత ప్రభుత్వంలోనూ కనిగిరి ఏఈగా పనిచేస్తూ దర్శి ఇన్చార్జిగా వ్యవహరించారు. రహదారుల పర్యవేక్షణకు వెళ్ళినప్పటికీ కార్యాలయాన్ని మరిచిపోతారని ఆయన కోసం కార్యాలయానికి వచ్చిన ప్రజలు అనేకసార్లుపై అధికారులకు ఫోన్ చేసి తెలియజేసినప్పటికీ ఫలితం లేదు. ఇప్పటికైనా అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న అధికారిపై చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.

సర్పంచ్‌ల పిల్లలకు తల్లికి వందనం వర్తింపచేయాలి : అనిల్

విశాలాంధ్ర - బాపట్ల : తల్లికి వందనం పథకం రాష్ట్రంలో ఉన్న సర్పంచుల పిల్లలు కూడా వర్తింప చేయాలని బాపట్ల మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు మూలపాలెం సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బొలిమేర అనీల్ కోరారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 13,325 గ్రామపంచాయతీలలో సర్పంచులు ఉంటే వారి పిల్లలకు తల్లికి వందనం పథకం వర్తింపు కాలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తల్లికి వందనం పథకం అనేక నిబంధనల పేరుతో అర్హులైన వారికి కూడా అందటం లేదన్నారు. అందులో భాగంగానే గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ ప్రథమ పౌరులైన సర్పంచుల పిల్లలకు కూడా రావడం లేదని ప్రభుత్వ ఉద్యోగులని రావటం దారుణమన్నారు. రాష్ట్రంలో ఉన్న సర్పంచుల్లో ఎక్కువ మంది ఎస్సీ ,ఎస్టీ ,బీసీ ,మైనార్టీ సర్పంచులు దారిద్ర రేఖకు దిగువన ఉన్నవారని సర్పంచులకు గౌరవ వేతనం నెలకి 3000 ఇస్తూ ప్రభుత్వ ఉద్యోగులని చెప్పడం చాలా దారుణం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ,పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ స్పందించి తల్లికి వందనం రాష్ట్రంలో ఉన్న సర్పంచుల పిల్లలకు వర్తింప చేయాలన్నారు.తల్లికి వందనం పథకం రాష్ట్రంలో ఉన్న సర్పంచ్ల పిల్లలకు వర్తింప చేయాలని లేని పక్షంలో ఆందోళన చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఐక్యతతో సమస్యలు పరిష్కరించుకుందాం

విశాలాంధ్ర - బాపట్ల : మాజీ సైనికులంతా ఐక్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకుందామని మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలిపారు. జిల్లాలోని నిజాంపట్నం అసోసియేషన్ కార్యాలయంలో జిల్లాలో రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘానికి మద్దతు తెలియజేసిన అన్ని ప్రాంతాల అసోసియేషన్‌ల ప్రతినిధులతో తాండ్ర ఎన్నికలు నిర్వహించారు. బాపట్ల జిల్లా అసోసియేషన్ కమిటి కొరకు నిర్వహించబడిన ఎన్నికలలో బాపట్ల, చినగంజాం, చందోలు, చెరుకుపల్లి, నిజాంపట్నం, రేపల్లె డివిజన్ల అసోసియేషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ ఎన్నికలకు గుంటూరు జిల్లాలోని పొన్నూరు తెనాలి అసోసియేషన్‌ల అధ్యక్షులు షేక్ మస్తాన్, కనపర్తి మహరాజు లు ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు.రాష్ట్ర కమిటి తరుపున న్యాయ సలహాదారులు ప్రముఖ న్యాయవాది నారాయణం కమల్ కుమార్‌లు పర్యవేక్షణ చేశారు. గౌరవాధ్యక్షులుగా చందోలు కు చెందిన మొహమ్మద్ ఆయుబ్,అధ్యక్షులుగా సీనియర్ మాజీ సైనికులు బావాజీ పాలెం సర్పంచ్ నజీర్ అహమ్మద్, వైస్ ప్రెసిడెంట్ గా బాపట్లకు చెందిన బాలాశివారెడ్డి, జనరల్ సెక్రటరీగా రేపల్లె డివిజన్ అధ్యక్షులు సుభాని బెగ్, జాయింట్ సెక్రటరీగా చెరుకుపల్లి అసోసియేషన్ అధ్యక్షుడు టి సుబ్బారావు, కోశాధికారిగా బాపట్లకు చెందిన షేక్ నిజాముద్దీన్, లీగల్ అడ్వైజర్ గా చినగంజాం కు చెందిన సీనియర్ మాజీ సైనికులు ప్రముఖ న్యాయవాది విఠల్ రెడ్డిలు ఎన్నుకున్నారు. జిల్లా నూతన కమిటీకి నిజాంపట్నం అసోసియేషన్ అధ్యక్షులు షేక్ సుల్తాన్ కు వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ గౌస్‌లకు తాండ్ర శుభాకాంక్షలు తెలిపారు.

ఆక్రమణల తొలగింపునకు శ్రీకారం

విశాలాంధ్ర-పామూరు : మండల కేంద్రమైన పామూరు పట్టణంలో ఎట్టకేలకు ఆక్రమణలు తొలగింపుకు అధికారులు శ్రీకారం చుట్టారు. పట్టణంలో కొన్ని సంవత్సరాల నుంచి ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. పట్టణంలోని కనిగిరి, సి ఎస్ పురం, నెల్లూరు, కందుకూరు రోడ్లకు ఇరువైపులా మురుగు కాలువలు సైతం ఆక్రమణలు చేసుకుని వ్యాపారాలు సాగిస్తున్నారు. తోపుడు బండ్లు, ఎక్కడబడితే అక్కడ ద్విచక్ర వాహనాలు, ఆటోలు నిలపడంతో ట్రాఫిక్ తీవ్ర రూపం దాల్చింది. ప్రభుత్వ అధికారులు అనేక సార్లు ఆక్రమణలు తొలగించుటకు మార్కింగ్ ఇవ్వడమేగానీ, అమలు చేయలేకపోయారు. సుందరీకరణలో భాగంగా రోడ్ల వెడల్పు చేయాలన్న ప్రభుత్వ దృఢ సంకల్పంతో అధికారులు కొన్ని రోజులు ముందు నుంచి మార్కింగ్ ఇచ్చి ఆక్రమణలు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని కొంత సమయం ఇచ్చారు. అక్రమ దారులు స్వచ్ఛందంగా అనేకమంది తొలగించుకున్నారు. ఇచ్చిన గడువు ముగియటంలో అధికారుల మాటలను లెక్కచేయని వారి ఆక్రమణలను శనివారం పోలీస్ సహకారం తీసుకొని పంచాయతీ, ఆర్ అండ్ బి, విద్యుత్ అధికారులు దగ్గర ఉండి యంత్రాలతో తొలగించారు. అయితే ఆక్రమణలు తొలగింపు తోపుడు బండ్లు పై వ్యాపారాలు చేసుకునే చిరు వ్యాపారులకు నష్టం కలిగే విధంగా ఉంటుందని ఆందోళన చెందుతుండగా, ఆక్రమణలు తొలగింపుతో ట్రాఫిక్ సమస్య తీరుతుందని కొందరు సంతోషం వ్యక్తం చేస్తూ అధికారులను ప్రశంసిస్తున్నారు.

తల్లికి వందనంపై మాట్లాడే అర్హత జగన్‌కు లేదు : మంత్రి

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : అమ్మఒడికి కోతలు పెట్టి తల్లుల్ని మోసం చేసిన జగన్‌కి తల్లికి వందనంపై మాట్లాడే అర్హత ఉందా? అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి జగన్‌ని నిలదీశారు. శనివారం ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెంలోని క్యాంప్ కార్యాలయంలో 32 మంది లబ్ధిదారులకు రూ.18 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంత్రి అందజేశారు. ఇప్పటి వరకు కొండపి నియోజకవర్గంలో రూ.12 కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ సంక్షేమానికి సరికొత్త నిర్వచనం తల్లికి వందనం. నాడు..నాన్నకు ఇంధనం పేరుతో నాసిరకం మద్యంతో జగన్ పేదల నుంచి వేల కోట్లు దోచుకున్నారు. నేడు తల్లికి వందనం పేరుతో చంద్రబాబు నాయుడు నేడు 67.27 లక్షల మంది తల్లుల ఖాతాల్లో రూ.10వేల కోట్లు జమ చేశారు. గతంలో కంటే 24.5లక్షల మంది తల్లులకు అదనంగా తల్లికి వందనం. వైసీపీకి మహిళలు ఓటెయ్యలేదని జగన్ వారిపై కక్ష పెంచుకున్నారు. అందుకే మా పాలనలో మహిళలు సంతోషంగా ఉంటే జగన్ ఓర్వలేక పోతున్నారు. పాలన అంటే బటన్ కాదు భవి ష్యత్తు నిర్మాణం అనే విధంగా కూటమి పాలన సాగుతోందని మంత్రి డా.డోలా బాల వీరాంజ నేయస్వామి అన్నారు.

సొంత నిధులతో రోడ్డు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాల మండలం హసనాబాద్ గ్రామంలోని ప్రధాన రహదారి గుంతలమయంగా మారడంతో స్పందించిన ఎంపీపీ గుమ్మా పద్మజా యల్లేష్, శనివారం గ్రామంలో రోడ్డు నిర్మాణ పనులను చేపట్టారు. ఎస్సీ కాలనీ నుంచి ఊర్లోకి గ్రావెల్ రోడ్డు నిర్మించే దుకు అవసరమైన పనులను చేపట్టారు. రహదారి ఇరువైపుల జేసీబీతో కాలువ పూడికతీత పనులను చేపట్టారు. ఎంపీపీ తన సొంతనిధులతో గ్రావెల్ రోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎంపీపీ గుమ్మా పద్మజా యల్లేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. వర్షాలు పడితే గ్రామంలోకి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడేవారిమని, ఇప్పుడు గ్రావెల్ రోడ్డు వేస్తుండడంతో ఆ సమస్య పరిష్కారం అవుతుందన్నారు.

లక్ష్మీ నరసింహ స్వామికి మంత్రి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - సింగరాయకొండ : సింగరాయ కొండ మండల పరిధిలోని పాత సింగరాయకొండ గ్రామంలో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు అందుకోవటం జరిగింది. ఈనెల 6 నుండి 16 వరకు లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల కార్యక్రమాలు జరుగు నేపథ్యంలో శనివారం స్వామివారి సేవలో మంత్రి స్వామి ప్రత్యేక పూజలు ఆచరించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు విరిగిగా పాల్గొన్నారు.

కవులు కళాకారుల జీవితం అజరామరం

విశాలాంధ్ర-ఒంగోలు : కవులు, కళాకారులు వారి సాహిత్యం ద్వారా, కళారూపాల ద్వారా వారి జీవితాలను ధన్యం చేసుకున్నారని రంగభూమి కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి అంగలకుర్తి ప్రసాద్ అన్నారు. ప్రతి నెల రెండవ శనివారం నిర్వహించే కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎన్టీఆర్ కళాక్షేత్రంలో నిర్వహించిన 96వ నెల కార్యక్రమానికి అంగలకుర్తి ప్రసాద్ అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఈ నెలలో మరణించిన కవులు, కళాకారులపై ఉపన్యాస కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రముఖ కవి శ్రీశ్రీ పై జాల్ది విద్యాధరరావు, డాక్టర్ నాగభైరవ కోటేశ్వరరావు పై, డాక్టర్ మండవ నరసింహారావు పై ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు, గుర్రం జాషువా పై గంగవరపు సునీత, కందుకూరి వీరేశలింగం పంతులు పై ఉన్నం జ్యోతి వాసు, గురజాడ అప్పారావు పై మాదేపల్లి సూర్య కుమారి, మల్లవరపు జాన్ పై దుగ్గినపల్లి ఎజ్రాశాస్త్రి, కొలకలూరి స్వరూపరాణి పై కొలకలూరి చక్రవర్తి, బలిజేపల్లి లక్ష్మీకాంతం పై చిట్టా శివప్రసాద్, నాగినేని నరసింహారావు పై మిదసల మల్లికార్జునరావు, ఒగిరాల ఆదిమూర్తి, గాంధ్ల వెంకటరావుపై అంగలకుర్తి ప్రసాద్ ప్రసంగించారు. నటరాజ స్వామి విగ్రహానికి పుష్పాలతో పూజ కార్యక్రమాన్ని జరిపించి కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమానికి ముందు బేబీ బృందం మువ్వ నాగేశ్వరరావు, చక్రాల మల్లికార్జునరావు, మిలటరీ కోటేశ్వరరావు ఆలపించిన సినీ గీతాలు అలరించాయి.

విత్తనం నాటుటకు భూములు సిద్ధం

విశాలాంధ్ర-ముండ్లమూరు : ముండ్ల మూరు మండలంలో ఖరీఫ్ సీజన్లో పంటలు వేసేందుకు రైతులు పొలాలు దుక్కులు దున్ని సిద్ధం చేశారు. ఈ సంవత్సరం ఋతుపవనాలు ముందుగా రావడంతో వర్షాలు కురిసి భూములు పదును అయ్యాయి. ఆ వానలకు రైతులు దుక్కులు దున్నారు. తరువాత వారం రోజులు పాటు వానలు కురవకపోవడంతో ఎండలు ఎక్కువగా కాయ డంతో భూము లలో కొంతమేర పదును తగ్గాయి. గత రెండు మూడు రోజుల నుండి ఏదో ఒక ప్రాంతంలో వర్షాలు కురుస్తుండడంతో రైతులు విత్తనాలు కొనుగోలు చేస్తున్నారు. సాగరు ఆయకట్టు భూముల్లో కొంతమేర పెసర, మినుము పైర్లు వేశారు. మెట్ట మాగా ణిభూముల్లో కంది సజ్జ పైర్లు వేసేందుకు రైతులు సమాయత్తమ వుతున్నారు. రైతులు పంటలు వేసేందుకు దుక్కులు దున్నుతున్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-పీసీపల్లి : యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని తహసీల్దార్ ఎంపీడీవో ఉష హనుమంతరావు అన్నారు. ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సన్నాహక ఏర్పాట్ల లో భాగంగా శనివారం ఉదయం మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యోగా సాధన నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం యోగా చేయడం ద్వారా ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో మండల అధికారులు కూటమి నాయకులు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

పులిదాడిలో రెండు ఎద్దులు మృతి

విశాలాంధ్ర- యర్రగొండపాలెం : మండలంలోని పాలుట్ల గిరిజన గూడెంలో పులి సంచారం మరింత తీవ్ర రూపం దాల్చింది. శనివారం తెల్లవారుజామున జరిగిన దాడిలో రెండు ఎద్దులు మృతి చెందాయి. ఇది స్థానిక గిరిజనులకు తీవ్ర ఆవేదనను కలిగించింది. దాడి సమయంలో గూడెంలోని సచివాలయం పక్కనే ఉన్న దొడ్డిలో పశువులు సేద తీరు తున్నాయి. పులిహఠాత్తుగా దాడి చేయడంతో రెండు ఎద్దులు ఘోరంగా మృతిచెందాయి. మిగతా పశువులు ముప్పు తలచుకుంటుండగా, గ్రామస్థులు కేకలు వేయడంతో పులి అక్కడి నుంచి పరుగెత్తింది. ఈ పులి దాడిలో మృతి చెందిన ఎద్దుల విలువ సుమారుగా రూ.70,000 ఉంటుందని నష్టపోయిన రైతు సేవ నాయక్ తెలిపారు. ఇదే మా జీవనాధారం. ప్రభుత్వం మాకు ఆర్థిక సహాయం చేయాలని ఆయన కోరుతున్నాడు. ఇన్ని ఏళ్లుగా గిరిజన గూడెంలో నివసిస్తున్నాం. అడవి లోతుల్లో పశువులను మేపేటప్పుడు బెదిరింపు ఉండేవి. అంతే తప్ప గ్రామంలోకి వచ్చి పశువులపై దాడి చేసిన ఘటనలు లేవని చెప్పారు. గ్రామంలో పులి దాడి మొదలయ్యాక గ్రామస్థులు రాత్రిళ్లు ఊపిరి పీల్చలేని పరిస్థితిలో ఉన్నారు. ఇప్పటికే రెండు పశువులు పోయాయి. రాత్రిళ్లయితే పులి మరిన్నీ దాడులు చేస్తుందేమోనని భయం. బిడ్డలతో కూడి బయటకు రావాలన్న ధైర్యం లేదని మహిళలు చెప్పుకుంటున్నారు. పాలుట్ల గిరిజన గూడెం సరిహద్దుల్లో పెద్ద పులులు రాకుండా అటవీశాఖ తక్షణ చర్యలు తీసుకోవాలి. పులిని పట్టుకొని తిరిగి అడవిలోకి తరలించాలి. అవసరమైతే బోన్లు పెట్టాలి. నిఘా పెంచాలి. ఈ దాడి పట్ల అధికారులు త్వరగా స్పందించి చర్యలు తీసుకోకపోతే పశుసంపదతో పాటు మానవ జీవితాలకు ప్రమాదం ఏర్పడే అవకాశం ముందని గిరిజనులు వాపోతున్నారు.